


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 15 ఆగస్టు 2025 పేజీలు 8


నగరంలో రాబోవు గణేష్ నవరాత్రి ఉత్సవాలను సజావుగా నిర్వహించేందుకు

# అందరు సహకరించాలి



**-నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్**

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో రాబోవు గణేష్ నవరాత్రి ఉత్సవాలను సజావుగా నిర్వహించేందుకుగాను నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో గురువారం బంజారాహిల్స్ రోడ్డు నెం.12లోని టి.జి.సి.సి.సి. భవనంలో అంతర్ విభాగ్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బల్దియా,జలమండలి, విద్యుత్, ఆర్టీసి, సైబరాబాద్,రాచకొండ పోలీసు అధికారులు,హైడ్రా, అగ్నిమాపక సేవలు,పర్యాటక ,సమాచార శాఖ,రవాణా,వైద్య శాఖలతోపాటు ఇతర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నేతలు,ఖైరతాబాద్ బడా గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం,రాత్రి వేళల్లో నిరంతరంగా విద్యుత్ దీపాలు వెలిగేలా చూడటం,నిమజ్జనం రోజున మిగతా 2లో

# బీసీల రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా 25న సత్యాగ్రహ దీక్ష

- పార్టీలపరంగా స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్లు వద్దు
- చట్టబద్ధ రిజర్వేషన్లు బీసీల హక్కు
- ఎన్నికల వాగ్దానం, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి
- హామీని నిలుపుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు వెతకండి
- బీసీలు సర్పంచ్ లు అయితే ఓర్వరా ..
- రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్ల కల్పన రాష్ట్ర ప్రభుత్వానిదే
- ముఖ్యమంత్రి కేంద్రం పేరుతో తప్పించుకోవద్దు
- మరోమారు అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్కు పంపాలి
- మండల్, మురళీధర్ రావు కమిషన్ ల గొడవలు పునరావృతం
- వ్యతిరేకించే వారిని వదిలిపెట్టం ..
- ఇందిరా పార్కులో సత్యాగ్రహ దీక్ష
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరిక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :

రాహుల్ గాంధీ ఎన్నికల హామీ, కామారెడ్డి డిక్లరేషన్ మేరకు చట్టబద్ధ 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్లాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. మిగతా 2లో







నగరంలో రాబోవు గణేష్ నవరాత్రి ఉత్సవాలను సజావుగా నిర్వహించేందుకు

# అందరు సహకరించాలి



**మొదటిపేజీ తరువాయి...** భక్తులకు సరిపడా తాగునీటి సౌకర్యాలు కల్పించడం,విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన వాహనాలను మండపాల నిర్వాహకులకు అందుబాటులో ఉంచడంవంటి వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా మార్గమధ్యలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, ఆయన కోరారు. ఈ సందర్భంగా బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ గణేష్ విగ్రహాల నిమజ్జనంకోసం ప్రత్యేకగా బేబీ పాండ్స్,క్రేన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు, 160 స్పెషల్ యాక్షన్ టీమ్‌లనుకూడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పెండింగ్‌లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించి అవసరమైన చర్యలు తీసుకుంటామని, అదనంగా అంబులెన్స్‌లు,అగ్నిమాపక బృందాలు,మొబైల్ టాయిలెట్లు,అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు,తాగునీటి సరఫరావంటి సౌకర్యాలను అందుబాటులోకి తెస్తామన్నారు. నిమజ్జనం రోజు బారికేడ్‌లను సమకూరుస్తామని,మెట్రో రైలు అధికారులు కూడా అర్థరాత్రివరకు అదనపు ట్రిప్పులు నడిపిస్తామని,అన్ని మండపాల వద్ద వైద్య బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా రాత్రి వేళల్లోకూడా సిబ్బందిని,అధికారులను నియమిస్తున్నామని ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్ పేర్కొన్నారు. టిజిఐసిసిసి డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ మూడు కమీషనరేట్ల పరిధిలోని సిసిటివి కెమెరాలను అనుసంధానం చేశామని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఇక్కడినుంచే నిఘా కొనసాగుతుందన్నారు. నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రసంగిస్తూ గణేష్ విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి కోర్టు ఆదేశాలను మండపాల నిర్వాహకులు తప్పకుండా పాటించాలని, మండప నిర్వాహకులు తమ విగ్రహాల వివరాలను సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలన్నారు.తమ పోలీసులకు పూర్తి సమాచారాన్ని ఇవ్వడంవల్ల తగిన ఏర్పాట్లు చేయడానికి పోలీసు శాఖ తరపున సరియైన భద్రత,సి.సి.టివి.ల ద్వారా నిఘా ఉంచడానికి ఎంతో వీలుకలుగుతుందన్నారు. మండపాల వద్ద సేవా ధృక్పథం ఉన్న వాలంటీర్లను నియమించుకోవాలని, ట్రాఫిక్‌కు,భక్తులకు, సామాన్య ప్రజలకు అంతరాయం కలుగకుండా పోలీసులతోపాటు వాటంటీర్లను నియమించుకోవాలని,ఏలాంటి సంఘటనలు జరుగకుండా మండపాల నిర్వాహకులు పూర్తి బాధ్యతను తీసుకోవాలన్నారు. డి.జె.సిస్టమ్‌వల్ల వృద్ధులకు, పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో గణేష్ ఉత్సవ సమితివారు తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని,ఆర్టీసివారు అదనంగా డ్రైవర్లను,మెకానిక్‌లను నిమజ్జనంకోసం సమకూర్చుకోవాలన్నారు. శ్రీగణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏలాంటి ఆటంకాలు ,అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా అందరు ఉత్సవాలను జరుపుకోవాలని,అన్ని శాఖలు సమన్వయంఓ పనిచేయాలని ఆయన కోరారు. శ్రీగణేష్ నవరాత్రి ఉత్సవాలకు హైదరాబాద్ సిటీ పోలీస్ తరపున పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం వినాయక చవితి,నవరాత్రి,మిలాద్ ఉన్ నబీ పండుగలు ఒకేసారి వస్తున్నందున అందరు సమన్వయంతో పోలీసులతో సహకరించాలన్నారు. ఈ సమన్వయ సమావేశంలో నగర అడిషనల్ సి.పి. విక్రమ్‌సింగ్ మాన్ ,బల్దియా కమీషనర్ ఆర్.వి. కర్ణన్, అడిషనల్ సి.వి. పి. విశ్వ ప్రసాద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్, హైడ్రా కమీషనర్ ఆర్.వి. రంగనాథ్, టిజిసిసిసి డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి, జాయింట్ సి.పి. సైబరాబాద్ గజరావు భూపాల్,హైదరాబాద్ సిటీ పోలీస్ అధికారులు,భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రాఘవరెడ్డి,శశిధర్‌రెడ్డి,సందీప్‌రాజ్, ఖైరతాబాద్ ఉత్సవ సమితి ప్రతినిధులు,ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా 25న సత్యాగ్రహ దీక్ష

**మొదటిపేజీ తరువాయి...** పార్టీలపరంగా రిజర్వేషన్లు వద్దని, 42 శాతం రిజర్వేషన్లను కోరుతూ ఈనెల 25న సత్యాగ్రహ దీక్షను ఇందిరా పార్కులో తలపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ దేశోద్ధారక భవనంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన 14 బీసీ సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీ ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై రిజర్వేషన్లను ఉద్దేశించి మాట్లాడారు. బీసీలకు భిక్ష వద్దని, హక్కుతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేశారు. ఈ శీతాకాల సమావేశంలో మరో మారు రిజర్వేషన్లు బిల్లుపై అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపాలని కోరారు. లేకుంటే సుప్రీంకోర్టులో మాండమాస్ ను వేసి బీసీల కు రిజర్వేషన్లను కల్పించాలని కోరారు. రిజర్వేషన్ల బాధ్యత రాజ్యాంగం లోని 243 డి 6 అధికరణ ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వాల దేనిని స్పష్టంగా ఉన్నట్లుగా తెలిపారు. ఇది మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై అబాండమేసి తప్పుకోవాలని చూస్తే ప్రభుత్వంతో యుద్ధం తప్పదని హెచ్చరించారు. రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ దేశానికి దిక్సూచిలా మారిందని చెబుతున్న రాహుల్ గాంధీ, రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై నోరు విప్పాలని కోరారు. చట్టంతో జీవో తెస్తే కోర్టులు కొట్టేయమని, ఈడబ్ల్యూఎస్ విషయంలో సీలింగ్ ఎత్తేసిన విషయం తెలియదా అని ప్రశ్నించారు. ఎంపరెకల్ డేటా ఆధారంగా కల్పిస్తున్న రిజర్వేషన్లపై కేసులు వస్తే కోర్టులో గెలిచేందుకు అవకాశం ఉందని నొక్కి చెప్పారు. సుప్రీం కోర్టులోనే ఎస్సీ ,ఎస్టీ ,బీసీలకు సీజేఐ రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లుగా తెలిపారు. రిజర్వేషన్లు వ్యతిరేకించే వారిపై యుద్ధం తప్పదని, మండల్, మురళీధర్ రావు కమిషన్ల సమయంలో జరిగిన ఆందోళనలే జరుగుతాయని హెచ్చరించారు. ఎన్నికల హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు పోతే సహించమని అన్నారు. పార్టీలకు అతీతంగా ఈనెల 25న తలపెట్టిన బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేసేందుకు అందరూ కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ హామీని నెరవేర్చాలని, పార్టీల పరంగా ఇచ్చే రిజర్వేషన్ల బిచ్చం తమకు వద్దని అన్నారు. గుజ్జ సత్యం మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చిక్కులు ఏర్పడితే, సుప్రీంకోర్టులో మాండమాసును రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోవచ్చునని గుర్తు చేశారు. బీసీలకు ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో గెలిచే అవకాశం ఉండదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్ల పల్లి అంజి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పగిళ్ల సతీష్, బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు జి అనంతయ్య, సతీష్, రాజేందర్, అనురాధ ,పద్మ ,శివ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల కో–ఆపరేటివ్ హౌజింగ్ సోసైటీకి నూతన మేనేజింగ్ కమిటీ ఏర్పాటు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ది హైదరాబాద్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ కో–ఆపరేటివ్ హౌజింగ్ సోసైటీ మేనేజింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లాకు నూతన కార్యవర్గం ఏర్పాటు అయింది. ఈ కమిటీ ఎన్నికలు గచ్చిబౌలిలో జరిగిన ఎన్నికలకు ఎన్నికల అధికారిగా మహ్మద్ యూసుఫ్ అలీ అధ్యక్షతన జరిగింది. నూతనంగా ఏర్పాటు అయిన మేనేజింగ్ కమిటీకి నూతన అధ్యక్షులుగా కె. ధర్మారెడ్డి,ఉపాధ్యక్షులుగా ఎం. కరుణాకర్, కార్యదర్శిగా బి. సత్యనారాయణరెడ్డి,కోశాధికారిగా జె. రాంచంద్ర ,సభ్యులుగా కె.శాంత,ఎం. రమాదేవి,ఎస్.గోపాల్,ఎస్.విశ్వనాథ్,సురేష్ పొద్దార్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు అయిన నూతన మేనేజింగ్ కమిటీ కార్యవర్గంను,సోసైటీ సభ్యులు ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు.



## పేదింటి ఆడబిడ్డ వివాహానికి బిసి సేన జిల్లా అధ్యక్షుడి తోడ్పాటు

నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): నందిగామ మండల కేంద్రానికి చెందిన ఏపూరి లక్ష్మమ్మ, రమేష్ దంపతుల కుమార్తె రాజ్యలక్ష్మివివాహానికి తోడ్పాటునిచ్చి దాతృత్వాన్ని చాటుకున్నారు బిసిసేన జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనుయాదవ్. ఈమేరకు స్థానిక నాయకులతో కలిసి నందిగామలో లక్ష్మమ్మ, రమేష్ దంపతులను కలిసి తనవంతుగా పుస్తెమెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల ఐక్యతకు ఉధ్యమిస్తూనే సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# కిమ్స్ హాస్పిటల్స్ లో న్యూరోమస్క్యులార్ ఫెసిలిటేషన్ వర్క్‌షాప్

ముఖ్య అతిథిగా పాల్గొన్న నెదర్లాండ్స్ సాక్షియన్ యూనివర్సిటీ డాక్టర్







హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కిమ్స్ హాస్పిటల్స్ రీహాబిలిటేషన్ విభాగం ఏషియన్ ట్రాన్స్‌కేర్ రీహాబిలిటేషన్ సెంటర్ సంయుక్తంగా "క్లినికల్ రీజనింగ్ ఇన్ ప్రోప్రియోసెప్టివ్ న్యూరోమస్క్యులార్ ఫెసిలిటేషన్"పై కీలక ప్రసంగాన్ని నిర్వహించాయి. దేశవ్యాప్తంగా నుండి ఫిజియోథెరపిస్టులు పాల్గొన్న 10రోజుల ప్రాక్టికల్ వర్క్‌షాప్‌కు ఈ ప్రసంగం ముగింపు ఘట్టంగా నిలిచింది.ఈ హైబ్రిడ్ ఈవెంట్‌లో దేశవ్యాప్తంగా 300 మందికి పైగా ఫిజియోథెరపిస్టులు పాల్గొన్నారు. నెదర్లాండ్స్‌లోని సాక్షియన్ యూనివర్సిటీకి చెందిన అంతర్జాతీయ ఖ్యాతి గల ఇన్‌స్ట్రక్టర్ డాక్టర్ ఫ్రెడ్ స్మీడ్స్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కీలక ప్రసంగం ఇచ్చారు. మస్క్యులోస్కెలెటల్ న్యూరాలజికల్ సమస్యలతో బాధపడుతున్న రోగులలో స్థూల మోటార్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి న్యూరో ఫెసిలిటేషన్ టెక్నిక్స్‌ను ఏకీకృతం చేయడంలోని ప్రాముఖ్యత, దాని వెనుక ఉన్న తార్కికతపై ఆయన పాల్గొనేవారితో చర్చించారు. ఏషియన్ ట్రాన్స్‌కేర్ రీహాబిలిటేషన్ సెంటర్ యూనిట్ హెడ్ డాక్టర్ సునీల్ రెడ్డి (పీటీ) మాట్లాడుతూ %–% ఈ వర్క్‌షాప్ లక్ష్యం థెరపిస్టులను ఒక వేదికపైకి తీసుకువచ్చి, ప్రోప్రియోసెప్టివ్ న్యూరోమస్క్యులార్ ఫెసిలిటేషన్‌ను అర్థం చేసుకునేలా చేయడం, అంతర్జాతీయ నిపుణుల మార్గదర్శకత్వంలో వారికి ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడమని తెలిపారు.కిమ్స్ ఆసుపత్రుల సెంటర్ ఫర్ రీహాబిలిటేషన్ డైరెక్టర్ డాక్టర్ సుధీంద్ర వూటూరి మాట్లాడుతూ ఫిజియోథెరపీ, ఆధునిక వైద్య సేవలకు సాటిగా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆయన మరింతగా పేర్కొంటూ %–%ప్రోప్రియోసెప్టివ్ న్యూరో మస్క్యులార్ ఫెసిలిటేషన్ అనేది శరీరంలోని ప్రోప్రియోసెప్టర్లను లక్ష్యంగా చేసుకుని కండరాల బలం, సౌలభ్యం, సమతుల్యం, ఫంక్షనల్ మూవ్‌మెంట్ ప్యాటర్న్‌ను మెరుగుపరిచే రీహాబిలిటేషన్ పద్ధతి. ఇది గాయాల నుండి లేదా న్యూరాలజికల్ పరిస్థితుల నుండి కోలుకుంటున్న వ్యక్తుల పునరావాసంలోనే కాకుండా, క్రీడాకారులు పనితీరును గరిష్టం చేసుకోవడానికి గాయాలను నివారించుకోవడానికి కూడా ఎంతో ఉపయోగకరం అని తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD**

**S.O.P.No.92 of 2025**

**Between:-**
**Miryala Seethamahalaxmi. ...Petitioner.**
**and**
**Telangana Grameena Bank and another. ...Respondents.**

To,
R2). All concerned

Whereas the above named Petitioner has filed the above OP against the Respondents, praying this Hon'ble Court to grant succession certificate in favor of the Petitioner enabling the Petitioner

i).to receive the amount of Rs.2,00,000/- along with accrued benefits, bonuses, etc. of Policy No.NIC001851117198037 under PMSBY (PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA) of her mother M. Srilatha.

You the above named Respondent no.2 take notice that the above case is posted on 08-10-2025 at 10.30 AM for your appearance and Counter, if any, and if you failed to appear before the above Hon'ble Court either in person or through advocate, otherwise the matter will be decided in your absence.

**//BY THE ORDER OF THE COURT//**
**Counsel for the Petitioner**
**KAMTALA SREENIVAS,**
**K. SAI KRISHNA, ADVOCATES**
**O/o. H.No.11-6-141 (6-35 old),**
**Pochammabagh Colony, Saroornagar,**
**Hyderabad - 35. Cell: 9440129813**

# ఘనంగా హర్ ఘర్ తిరంగా



కొంపల్లి మేజర్ న్యూస్ :78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు గురువారం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తాలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పురపాలక భాజపా అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి భారతీయుని గుండెల్లో ముఖ్యంగా యువత మత్తుకు మాదక ద్రవ్యలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉంటూ అణువణువూ దేశ భక్తి నిండి ఉండాలని సూచించారు. దేశంలో ఎప్పుడు ఎలాంటి విపత్తు వచ్చిన నేను సైతం దేశం కోసం అనే నినాదంతో ముందుకు నడవాలని కోరారు. సరిహద్దులో సైనికులు, గ్రామాల్లో రైతులు దేశం కోసం తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా కంటికి రెప్పలా దేశాన్ని కాపాడుతున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని భారతజాతి ఐక్యత చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. విగ్నేశ్వర్ చారి, జిల్లా ఉపాధ్యక్షురాలు బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు డి.శ్యామ్ రావ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల రామచంద్రరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఏ మల్లేష్ యాదవ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు తురాయి భాను గౌడ్, దమ్మగారి సీతారాంరెడ్డి, కార్యదర్శి ఎస్ లత, సీనియర్ బీజేపీ నాయకులు డి.ప్రభాకర్ రెడ్డి, ఏ. శ్రీనివాస్ యాదవ్, వై జంగారెడ్డి, జి మోహన్ రెడ్డి, శ్రీనివాస్, యువమోర్చ నాయకులు ఆకుల విజయ్, ఆకుల యశ్వంత్, నవీన్, చిన్న ముదిరాజ్, పోలింగ్ బూత్ అధ్యక్షులు అందె అశోక్, పి. మాధవరెడ్డి, గుడ్ల జగదీశ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# 16న రాగ నాట్యాలయ వేడుక..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :రాగ నాట్యాలయ ఇమయం ఆర్ట్స్ అఫ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏ టీ. శంకర్ రామన్ ఆధ్వర్యం లో కల్చరల్ ఈవెంట్ గానసభలో ఈ శనివారం 16న త్యాగరాయ గానసభలోఉ.10 గంటలకు నిర్వహిస్తున్నారు. వంశీ రామరాజు డా. సి ఎన్ గోపీ నాథ్ డా. సముద్రాల వేణుగోపాలా చారి

డా. శంకర్ రామి శెట్టి శంకర్ రామన్ అతిథులు గా హాజరవుతున్నారు. రాగ నాట్యాలయ డైరెక్టర్ రాగ రంజని ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు.రాగ నాట్యాలయ బాలల నాట్య ప్రదర్శన ఉంటుంది.



హస్తినాపురం డివిజన్ శ్రీ రమణ కాలనీ ఫేజ్ 2 నూతన కమిటీ అధ్యక్షులు బ్రహ్మాచారి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి , వాసుదేవరావు , జనరల్ సెక్రటరీ గోవర్ధన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ అశోక్ గౌడ్ , ట్రెజర ర్ గుర్నాథ్ రెడ్డి లు మాజీ వార్డ్ కమిటీ మెంబర్ మొహమ్మద్ సయ్యద్ పాషా ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి , గోపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి , సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# మసక బారుతున్న భారత ఎన్నికల కమిషన్ ప్రతిష్ట



- సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా
- ప్రజా సమస్యలే ఎజెండగా ఉద్యమాలకు సిద్ధం కావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి. ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు
- ఘనంగా సిపిఐ 24 వ హైదరాబాద్ జిల్లా మహాసభలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్ లో గురువారం జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హైదరాబాద్ జిల్లా 24వ మహాసభ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ, అజీజ్ పాషా పార్టీ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాసభను ప్రారంభించి పార్టీ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికార కేంద్ర ప్రభుత్వం స్వయం ప్రతిపత్తి గల కేంద్ర ఎన్నికల కమిషన్ ద్వారా తప్పుడు ఓట్లను సృష్టించి ఎన్నికలలో బలం చాటుతుందని తెలిపారు.బీహార్ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ "సర్" పేరిట దాదాపు 65 లక్షల దళిత మైనార్టీ ఓట్లను అక్రమంగా తొలగించడం ద్వారా ఎన్నికల కమిషన్ తన విశ్వసనీయతను కోల్పోయిందని అన్నారు .పెహల్గాం దాడిలో మరణించిన భారత పౌరులకు సానుభూతిని తెలియజేస్తూ దాడి సమయంలో సరిహద్దులలో ఉండాల్సిన కనీస భద్రత లేకపోవడాన్ని తప్పు పట్టారు భారత ప్రభుత్వం పాలస్తీనా , ఇతర దేశాల పట్ల అవలంబిస్తున్న విదేశీ విధానాలపై ప్రశ్నలు సంధించారు.నరేంద్ర మోడీ తీరు వల్లే అమెరికా అధ్యక్షుడు ట్రంపు భారత్ పై టారిఫ్ లను 50% పెంచారని విమర్శించారు. దేశంలోని యువతకు, ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం మనుషుల మధ్య మత చిచ్చులు పెంచి మతాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారని అన్నారు.సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం సాంబశివ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ, రాష్ట్రంలో గత పదేళ్లుగా సాగిన పాలన అవినీతిమయం, బి ఆర్ ఎస్ కు గత ఎన్నికల్లో కమ్యూనిస్టులు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తో పొత్తు ఉన్నప్పటికీ, ఎన్నికల సమయం వరకే అన్నారు. అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తమ బలాన్ని చాటి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి లాంటి ఫాసిస్టు విధానాలను అవలంబిస్తూ ఒక వర్గం ప్రజల పైన విద్వేష ప్రచారాన్ని చేస్తూ పిల్లల మనసుల్లో తప్పుడు భావాలను పెంపొందించే చర్యలను అడుగడుగున అడ్డుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ ప్రేమ్ పావని, జిల్లా నిర్మాణ బాధ్యులు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ ప్రతినిధులను ఉద్దేశించి దిశా నిర్దేశం చేయడం జరిగింది. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి గత మహాసభల నుండి నేటి మహాసభలకు జరిగిన కార్యక్రమాలు రాజకీయ నిర్మాణ కార్యదర్శి నివేదికను మహాసభల్లో ప్రవేశపెట్టడం జరిగింది.ఈ మహాసభలోజిల్లా సహాయ కార్యదర్శులు స్టాలిన్, కమతం యాదగిరి, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్, ఎం నరసింహ, బి. వెంకటేశం, శంకర్ నాయక్, సలీం ఖాన్, శంషుద్దీన్, శ్రీకాంత్, నలిని, కాంపల్లి శ్రీనివాస్, ఎం. వెంకటస్వామి, మహమ్మద్ సలీం, ఉమర్ ఖాన్ తోపాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు 120 ప్రతినిధులు పాల్గొన్నారు.

# వజ్రా టీవీఎస్ నూతన షోరూమ్ ప్రారంభం

కొంపల్లి మేజర్ న్యూస్ : వాహన రంగంలో ప్రజల పెన్నిధి టీవీఎస్ కంపెనీ లిమిటెడ్ పెట్‌బషీర్ బాగ్ పరిధిలోనీ కొంపల్లిలో వజ్రా టీవీఎస్ షోరూమ్ నూతన బ్రాంచ్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, జబర్దస్త్ ఫేమ్ వర్ష హాజరై రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో కొంపల్లి ప్రాంతం చాలా అభివృద్ధి చెందుతుందని, అన్ని సౌకర్యాలు ఇక్కడే లభిస్తున్నాయని అన్నారు. ప్రజలకు మరింత అందుబాటులో అత్యాధునిక టూ–వీలర్ సదుపాయాలు, నాణ్యమైన సర్వీస్ అందించడానికి ఈ టీవీఎస్ షోరూమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. మొదటి షో రూమ్ ఖమ్మంలో రెండవ షో రూమ్ కొంపల్లిలో ఏర్పాటు చేసినందుకు మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ కుమార్, వెంకటస్వామికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం టీవీఎస్ మోటార్ కంపెనీ లిమిటెడ్ జనరల్ మేనేజర్ కేంద్ర జోషి, వజ్ర టీవీఎస్ కొంపల్లి జనరల్ మేనేజర్ మహమ్మద్ యాకూబ్ సుచిత్రలో గల టీవీఎస్ సర్వీస్ సెంటర్ ని ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో టీవీఎస్ షో రూమ్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా దిల్‌సుఖ్‌నగర్ నారాయణ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దిల్‌సుఖ్‌నగర్ నారాయణ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి మరియు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగస్టు 14న అంగరంగ వైభవంగా నిర్వహించారు పాఠశాల ఆవరణ జెండాలతో, పూలతో, రంగురంగుల అలంకరణలతో కళకళలాడి విద్యార్థులు రాధా, గోపిక, కృష్ణుడు, గాంధీజీ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, సరోజినీ నాయుడు, ఝాన్సీ లక్ష్మీబాయి, భారతమాత వేషధారణలతో ఆకట్టుకొని చిన్నారులు చిన్ని కృష్ణుల వేషంలో రాధా, గోపికలతో ఆటపాటలు ఆడుతూ వెన్నకుండలతో క్రీడలు, పిల్లనగ్రోవి పాటలు పాడి ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని హడావుడితో సందడి వాతావరణాన్ని సృష్టించగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, విన్యాసాలు, జానపద నృత్యాలు, స్వాతంత్ర్య సమర గాథలపై చిన్న నాటికలు చూసి తల్లిదండ్రులు, ప్రేక్షకులు చప్పట్లతో అభినందించగా ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణవేణి జాతీయ జెండా గూర్చి, శ్రీకృష్ణుని జీవిత చరిత్రను, ఆయన బోధనలను, జన్మాష్టమి విశిష్టతను వివరించడంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవం మనకు అందించిన స్వేచ్ఛ విలువ, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యతలను విద్యార్థులకు గుర్తుచేసి దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత ముఖ్యమని ఉద్బోధించగా వైస్ ప్రిన్సిపాల్ సౌమ్య , ఉపాధ్యాయులు శాలిని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరింపజేసి యువత దేశప్రతిష్ట కోసం కృషి చేయాలని పిలుపునిచ్చి విద్యార్థుల్లో దేశప్రేమ భావనను పెంపొందించగా ముఖ్య అతిథులుగా హాజరైన జి.ఎం. గోపాల్ రెడ్డి , ఏ.జి.ఎమ్. హేమాంబర్ , ఆర్.ఐ. రవిప్రసాద్ , ఎ.ఓ. రామ్‌రాజ్ విద్యార్థుల ప్రతిభను, సృజనాత్మకతను, దేశభక్తి ఉత్సాహాన్ని అభినందించి ఈ రెండు వేడుకలను ఒకే వేదికపై సమన్వయం చేసి విద్యార్థులలో ఆధ్యాత్మికత, దేశభక్తి రెండింటినీ బలపరిచిన ఈ కార్యక్రమం జాతీయ గీతంతో ఘనంగా ముగిసింది.

IN THE COURT OF HON'BLE III ADDL. SENIOR CIVIL JUDGE
RANGA REDDY DISTRICT
AT L B NAGAR
O.S.NO. 518 OF 2025
Between: -
Smt Mantha Haimavathi and others ... Plaintiffs
And
1. The State of Telangana through, The Tahsildar, Balapur Mandal, R.R. District.
2. All Concerned ...Defendants
To,
All Concern
Please take that the above named plaintiffs have filed a suit for declaration, to declare the plaintiffs as legal heirs of deceased Sri Mantha Satyanarayana Murthy ® M. Satyanarayana Murthy who died on 17.01.2025 against the defendants. The suit posted was on 08.09.2025 for your appearance. You are therefore requested to be present before the above mentioned court on 08.09.2025 at 10.30 a.m. in person or through an advocate. Failing which you will be set exparte suit will be proceeded against you in your absence.
By order of the Court.
(DONTHINENI SRINIVAS RAO)
B. Narsi Reddy, N Prasad,
M. Sriharsha Reddy, P Prashanth,
Advocates
Office at : Flat No.101, Ist Floor,
Sunanda Apartments, Saleem Nagar Colony,
Moosarambagh, Hyderabad-500 036.
Cell: 9849154684, 9553530626
Counsel for the Plaintiffs

# బేగంబజార్‌లో కూలిపోయిన శిథిలావస్థ భవనం...

▶▶ ఇదే ప్రాంతంలో మరో భవనం కూలిపోవడానికి సిద్ధంగా ఉంది ▶▶ గోషామహల్ సర్కిల్ బేగంబజార్‌లోని స్వస్తిక్ మిర్చి ప్రాంతంలోగల శిథిలావస్థ భవనాన్ని సీజ్‌చేసిన జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సి.సి.పి. అధికారి





అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః నగరంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి బల్దియా గోషామహల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లోగల శిథిలావస్థ భవనాలు ప్రమాదకరంగా మారాయి. ఇక్కడి వ్యాపార సముదాయాల్లో పురాతన భవనాలు శిథిలావస్థకుచేరి,ప్రమాదకరంగా ఉన్నాయి. అయితే ఈ భవనాల విషయంలో అటు భవన యాజమానికి,ఇటు అద్దెకు ఉంటున్నవారిమధ్య వివాదాలు,కోర్టు కేసుల కారణం....దీనికితోడు బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్య,ంఆశ్రద్ధవల్లకూడ కొన్ని శిథిలావస్థకు చేరి,ప్రమాదకరంగా మారిన భవనాలను కూల్చివేయకుండా ప్రేక్షక పాత్రను పోషించడంతో,ఆ భవనాలు ఏక్షణంలో కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకుంది. ఇట్టి భవనాలను కూల్చివేయాలంటూ స్వయంగా భవన యాజమానులు బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులకు విన్నవించిన,ఈ విషయంలో దాగుడుమూతలు ఆడుతున్నట్లు భవన యాజమానులు,స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదకరంగా మారిన శిథిలావస్థకు చేరిన భవనాలు ఆకస్మాత్తుగా కూలిపోయి, ఘోర ప్రమాదం సంభవిస్తే, ఏవరు బాధ్యత వహిస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రధానంగా బేగంబజార్ ఫీల్‌ఖానా సంతోషిమాతా దేవాలయం సమీపం,స్వస్తిక్ మిర్చి సమీపంలోగల పాత భవనాలు శిథిలావస్థకుచేరి ప్రమాదకరంగా తయారయింది. ఈ భవనాల కూల్చివేత గురించి స్థానికులు పలుమార్లు గోషామహల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి వారు కేవలం గత రెండేళ్ళుగా నోటీసులతోనే కాలంగడిపినట్లు స్థానికులు విమర్శిస్తున్నారు. శిథిలావస్థకు చేరిన భవనాల కూల్చివేత గురించి ముఖ్యమంత్రి పేషీ,కోర్టు,బల్దియా ఉన్నతాధికారులు తగిన ఆదేశాలు జారీచేసినప్పటికి, గోషామహల్ సర్కిల్ అధికారులుమాత్రం ఆదేశాలను బేఖాతర్ చేసినట్లు, అయితే ఏట్టకేలకు బల్దియా టౌన్ ప్లానింగ్ సి.సి.పి. శ్రీనివాస్‌యాదవ్ వెంటనే స్పందించి, గురువారం బేగంబజార్ స్వస్తిక్ మిర్చి ప్రాంతంలోగల శిథిలావస్థకు చేరిన భవనాన్ని సీజ్‌చేసి,గోడకు హెచ్చరిక నోటీసును అంటించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు కేవలం సీజ్‌చేసి,నోటీసులు అంటించి చేతులు దులుపుకుంటారా.....లేకపోతే, పూర్తి స్థాయిలో శిథిలావస్థకు చేరి,ప్రమాదకరంగా మారిన భవనాన్ని కూల్చివేసి,ప్రమాదాలను నివారించేదిశగా పావులుకదుపుతారా అనే ప్రశ్న స్థానికంగా వినవస్తున్నాయి. ఏది ఏమైన "చేతులు కాలకముందే అధికారులు ఆకులు పట్టుకోవాలి" అనే సామెతను అర్థం చేసుకుని, శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి, సీజ్ చేసి అట్టి భవనాలను కూల్చివేసి,ప్రమాదాల నివారణ దిశగా బల్దియా గోషామహల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఏవిధంగా చర్యలు తీసుకుంటారో స్థానికులు ఏదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు స్వస్తిక్ మిర్చి ప్రాంతంలోగల శిథిలావస్థ భవనంకు హెచ్చరిక నోటీసు అంటించి,ఈ భవనం ప్రాంగణం చుట్టూ ప్రత్యేకంగా ఫెన్సింగ్ చేసిన వాటిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తొలగించారు. దీంతో ఈ భవనం ప్రాంగణంలోకి తిరిగి అక్కడే కూర్చొడానికి,అక్కడే తిష్టవేయడానికి పూర్తి అవకాశం కలుగుతుంది. టౌన్ ప్లానింగ్ అధికారులు వేసిన తాత్కలిక ఫెన్సింగ్ మార్క్‌ను తొలగించడంవల్ల,ఏమాత్రం ఈ భవనం కూలిపోతే,అందుకు జరిగే నష్టానికి ఏవరు నైతిక బాధ్యత వహిస్తారో బల్దియా అధికారులే తేల్చుకోవల్సి వస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు.

# జగన్ కోటలో దేశం గెలుపు

▶▶ అభివృద్ధి, సంక్షేమానికి మలుపు ▶▶ పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

▶▶ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టి.డి.పి అధ్యక్షుడు గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పులివెందులలో జరిగిన జడ్పిటిసి ఉప ఎన్నికలలో ప్రజలు అభివృద్ధి సంక్షేమానికి పట్టం గట్టారని ఇది ప్రజా విజయానికి నిదర్శనమని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత అన్నారు. అభివృద్ధి కోసమే ప్రజలు ఈ తరహా తీర్పు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. పులివెందులలో తెలుగుదేశం విజయం పట్ల గద్దె విజయ్‌నేత హర్షం వ్యక్తం చేస్తు వైస్ జగన్‌కు కంచుకోట, వైసిపి గడ్డపై ప్రజలు తెలుగుదేశంకు మద్దతు పలికి దేశం జెండా ఎగురవేయడం శుభపరిణామం అన్నారు. అభివృద్ధి అంటేనే చంద్రబాబునాయుడు అని చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసిన కడప ప్రజలు తెలుగుదే శాన్ని గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టారని తెలిపారు. దేశం అధినేత చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసిన ప్రపంచ దేశాలు చంద్రబాబు వైపు చూస్తున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి మారు పేరైన తెలుగుదేశం పార్టీని రాబోయే రోజుల్లో తెలంగాణలో బలోపేతం చేసి అధికారం వైపు తీసుకువెళ్లేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని, తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి నేటికి బలమైన క్యాడర్, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారని ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత పేర్కొన్నారు.

# బౌద్ధనగర్‌లో హర్ ఘర్ తిరంగా యాత్ర





సీతాఫలమండి, మేజర్ న్యూస్: 79వ స్వాతంత్ర దినోత్సవోత్సవాల సందర్భంగా హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా బౌద్ధానగర్ డివిజన్ ఈశ్వరిబాయి నగర్‌లో కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్షకిరణ్ తిరంగా యాత్ర నిర్వహించారు. మధురానగర్‌లోని కేశవ్ కాన్సెప్ట్ స్కూల్ యాజమాన్యానికి జాతీయ జెండాలను అందించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్యామ్, రాజకుమార్ నేత, ప్రమోద్, గిరి, యాదమ్మ, జ్యోత్స్న, ప్రమీల, మౌనిక, మమత, సనా, రెహానా తదితరులు పాల్గొన్నారు.

## సహజ లక్ష్మీపురం రచించిన పుస్తకావిష్కరణ



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 14: అస్తిత్వం దశమ వార్షికోత్సవం సందర్భంగా చిన్నారి సహజ లక్ష్మీపురం రచించిన హియర్ ఐ బిగిన్ పుస్తకావిష్కరణ సభ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలో సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కె రాణి రజిత మాధురి పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సహజ లక్ష్మీపురం ప్రగతి విద్యా నికేతన్ స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువుతూ.. సామాజిక, మానవ సంబంధాలపై ఇంగ్లీష్ లో పుస్తకాన్ని రచించడం అభినందనీయమన్నారు. సహజ చిన్నతనం నుంచే మనసులోని ఆలోచనలను కవిత్వంగా రాయడం మొదలు పెట్టిందని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సహజ మాట్లాడుతూ.. తన తల్లి దండ్రుల ప్రేరణతో పుస్తకం రాయాలనే సంకల్పం వచ్చిందన్నారు. అనేక ఇంగ్లీష్ పుస్తకాలను చదివి తన ఆలోచన విధానాలతో పుస్తకాన్ని రచించానని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ కవి వెంకటరమణ మూర్తి, సంస్థ అధ్యక్షురాలు మంజుల, సహజ తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక కార్యక్రమం

- మెడికవర్ హాస్పిటల్స్ రూ. 1947కి పూర్తి ఆరోగ్య తనిఖీలను అందిస్తుంది



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, మెడికవర్ హాస్పిటల్స్ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రత్యేక ఆరోగ్య తనిఖీ ప్యాకేజీని అందిస్తోంది. దీనిని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ శ్రీ జిల్లెల చిన్నా రెడ్డి గారు 'వందేమాతరం హెల్త్ చెక్-అప్ ప్యాకేజీ' పేరుతో ప్రారంభించారు. ఈ ప్యాకేజీలో, క్రింద పేర్కొన్న ముఖ్యమైన పరీక్షలు మరియు సంప్రదింపులను కేవలం రూ. 1947/- (పంతొమ్మిది వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) చెల్లించడం ద్వారా పొందవచ్చు. CBP, CUE, లిపిడ్ ప్రొఫైల్, LFT, ఛాతీ ఎక్స్-రే (ఫిల్మ్ లేకుండా), %ECG, 2D% msÃ, %PFT, HbA1c%, సీరం యూరియా, అల్ట్రాసౌండ్ స్కానింగ్ (ఉదరం %&% పెల్విస్), సీరం క్రియేటినిన్ ఇందులో చేర్చబడ్డాయి. ఈ ప్యాకేజీ ఆఫర్ ఆగస్టు 31, 2025 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. పూర్తి వివరాల కోసం, దయచేసి 04068334455 నంబర్‌లో సంప్రదించండి. ఆరోగ్యకరమైన భారతదేశం కోసం, మెడికవర్ హాస్పిటల్స్ ఎల్లప్పుడూ మీతో ఉంటాయి.

## రిటైర్డు ఏ.ఎస్.ఐ.శ్రీనివాస్‌రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో నూతన దంపతులను ఆశీర్వదించిన సి.సి.ఎస్. ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరిటైర్డ్ ఏ.ఎస్.ఐ. బి. శ్రీనివాస్‌రెడ్డి,బి. వైదేహిల కుమారుడు నితిన్‌కుమార్‌రెడ్డి వివాహం రుషతో గురువారం మధ్యాహ్నం లంగర్‌హౌజ్ ఇబ్రహీంబాగ్‌లోని తారామతి-బారాదరి రిసార్ట్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో సి.సి.ఎస్. ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ విచ్చేసి, నూతన దంపతులను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో ఈస్ట్ జోన్ అదనపు డి.సి.పి. జె. నర్సయ్య, ఏ.సి.పి. వేంకటేశ్వర్‌రావుతోపాటు పలువురు పోలీసు కిందిస్థాయి అధికారులు,సిబ్బంది, వివిధ రంగాలకు చెందిన పలువురు ఆత్మీయులు,బంధుమిత్రులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## పద్మావతి కాలనీలో వైభవంగా శ్రీ బంగారు మైసమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



హాజరై ప్రత్యేక పూజలు చేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి పద్మావతి కాలనీలోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ ఆలయ 11 వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. వేడుకల్లో ఆలయ కమిటి ఆహ్వానం మేరకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరన చేశారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి కిషన్, రాజు, సుభాష్, కిరణ్, రామ్మోహన్, రామయ్య, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దేశభక్తిలో స్కేటింగ్ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో

# యమ స్కేటింగ్ అకాడమీ యువ తారలు మెరిశారు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : జింఖానా గ్రౌండ్ లో స్వేచ్ఛ మరియు దేశభక్తి యొక్క స్ఫూర్తి పూర్తిగా ప్రదర్శించబడింది, ఇక్కడ లిలియమ స్కేటింగ్ అకాడమీలి యొక్క ప్రతిభావంతులైన యువ స్కేటర్లు భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడానికి స్ఫూర్తిదాయకమైన మరియు దృశ్యపరంగా అద్భుతమైన ప్రదర్శనతో సమావేశమయ్యారు. 5 నుండి 12 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు, వారి ఉద్వేగభరితమైన కోచ్ లిలిఅనూప్ కుమార్ యామలి మార్గదర్శకత్వంలో, అథ్లెటిసిజం, కళాత్మకత మరియు జాతీయ గర్వం యొక్క ప్రత్యేకమైన మిశ్రమాన్ని ప్రదర్శించారు. భారతీయ త్రివర్ణ పతాకం నుండి ప్రేరణ పొందిన ఉత్సాహభరితమైన దుస్తులలో, స్కేటర్లు ప్రేక్షకులను ఆకర్షించే మరియు చూపరులకు చిరునవ్వులు తెచ్చే సమకాలీకరించబడిన దినచర్యను ప్రదర్శించారు. వారి నిర్మాణం, శక్తి మరియు క్రమశిక్షణ స్కేటింగ్ పట్ల వారి ప్రేమను మాత్రమే కాకుండా దేశం పట్ల వారి లోతైన గౌరవాన్ని కూడా ప్రతిబింబిస్తాయి. ఈ కార్యక్రమంలో అత్యంత అద్భుతమైన క్షణాలలో ఒకటి, ఒక యువ స్కేటర్ తమ తలపై భారత జెండాను ఎగురవేసినప్పుడు, సహచరులు వేడుకల చుట్టుముట్టారు. పచ్చదనం మరియు విశాలమైన ఆకాశం యొక్క నేపథ్యం ఈ సన్నివేశానికి సహజ ఆకర్షణను జోడించింది, ఇది భారతదేశ యువత స్ఫూర్తిని మరియు ఐక్యతను పరిపూర్ణంగా ప్రతిబింబిస్తుంది.

## సఫిల్ గూడ మినీ టాంక్ బాండ్ పై బహుజన వీరుల విగ్రహాలను ఏర్పాటు చేయాలి

### బహుజన కులాల చైతన్య వేదిక నాయకుల వినతి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్ గూడ మినీ టాంక్ బాండ్ పై బహుజన కులాల అమర వీరుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని బహుజన కులాల చైతన్య వేదిక మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం వారు, మల్కాజిగిరి సర్కి ల్ ఉప కమిషనర్ జకియా సుల్తానాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బహుజన కులా ల అమర వీరులైన మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే, బాబా సాహెబ్ అంబేద్కర్ (మాల), బాబు జగ్జీవన్ రాం(మా దిగ), సంత్ సేవాలాల్(నాయక్), దొడ్డి కొమ రయ్య(కురుమ), సర్వాయి పాపన్న(గౌడ్), చాకలి ఐలమ్మ(రజక), బెల్లి లలిత (యాద వ్), పండుగ సాయన్న (ముదిరాజ్), (గిరిజన యోధుడు) కొమరం భీమ్, కొండా లక్ష్మణ్ బాపూజీ (నేత), ఆచార్య కొత్తపల్లి జయశం కర్ సార్ (విశ్వకర్మ) శ్రీకాంత్ చారి, పుంజాల శివశంకర్ (మున్నూరు కాపు), కానిస్టేబుల్ కిష్టయ్యల చేసిన సేవలు పోరాటాలను గుర్తించి, ఆ మహనీయుల గురించి భావి తరాల వారికి తెలియజేసేలా వారి విగ్రహాల ను సఫిల్ గూడ మినీ టాంక్ బండ్



పై ఏర్పా టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన కులాల చైతన్య వేదిక నాయకులు వగ్గు చంద్రశేఖర్ రావు కురుమ, పూలపల్లి సుందర్ యాదవ్, ఇనుముల రాజు మున్నూ రు కాపు, జినికుంట్ల రమేష్ గౌడ్, జీడి నవీన్ గౌడ్, కరణం గోపి, అప్పాల శ్రీనివాస్ పటేల్, పందికొండ కిరణ్ కుమార్ రజక, గౌతమ్ రాజ్ మాదిగ, చెరకు సాంబరాజు ముదిరాజ్, శ్రీని వాస్ మాదిగ, హరికృష్ణ యాదవ్, భిక్షపతి యాదవ్,నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కీలుబొమ్మగా వ్యవహరిస్తున్న రాష్ట్ర గవర్నర్


### - 18 న ఆమ్ ఆద్మీ పార్టీ "చలో రాజభవన్" - ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కేంద్ర ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా వ్యవహరించడం దుర్మార్గం అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఉద్యోగ, విద్యతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్ బిల్లు, తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్ 2018 చట్ట సవరణ ఆర్డినెన్సు నేరుగా రాష్ట్రపతికి పంపించడాన్ని నిరసిస్తూ ఈనెల 18 న ఆమ్ ఆద్మీ పార్టీ చేపట్టే "చలో రాజభవన్" గోడ పత్రికను డాక్టర్ దిడ్డి సుధాకర్ తోపాటు ఆప్ రాష్ట్ర నేతలు బుర్ర రాము గౌడ్, విజయ్ మల్లంగి, ఎంఏ. మజీద్, నర్సింగ్ యమునా గౌడ్, జిల్లోజు హేమ జావీద్ షరీఫ్, తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన ఉద్యోగ, విద్యతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ రాష్ట్రపతికి పంపించడం, అక్కడ కేంద్ర ప్రభుత్వ నీచరాజకీయాల వల్ల జాప్యం జరుగుతుండడం అన్యాయం అని అన్నారు. 50% రేజర్వేషన్ల క్యాప్ ఉన్న తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్ 2018 చట్ట సవరణ ఆర్డినెన్సు ను ఆమోదించే అధికారం గవర్నర్ కు ఉందని, ఇది ఆమోదించబడితే రేజర్వేషన్ల క్యాప్ తొలగి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42% రేజర్వేషన్లు కల్పించవచ్చునని అన్నారు. కానీ గవర్నర్ ఈ ఆర్డినెన్సు ను కూడా రాష్ట్రపతికి పంపించడం దుర్మార్గమన్నారు. బీసీ లకు 42% రేజర్వేషన్లు కల్పించడంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. బుర్ర రాము గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర బీసీల్లో ముస్లింలు కూడా ఉన్నారని సాకు చూపెడుతూ రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు 42% బీసీ రేజర్వేషన్లను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర బీసీల్లో ముస్లింలు ఒక్కశాతంకూడా లేరని, 90% ముస్లింలు ఓసీ లుగాఉన్నారని వారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రేజర్వేషన్లు పొందుతున్నారని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు తెలియదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఆప్ నేతలు భాస్కర్, మౌనిక, అబ్దుల్, ముక్తాదిర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : వివిధ ప్రాంతాల్లో జరిగిన పలు శుభకార్యాల వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ గురువారం పాల్గొన్నారు. మోకిల లోని ఆర్య కన్వెన్షన్ లో కొండాపూర్ నివాసులు నీలం జగన్ కుమార్తె వివాహ వేడుకల్లో అలాగే నార్సింగ్ లోని ఎమ్మెస్ రాయల్ ఫంక్షన్ హాల్ లో బాచుపల్లి నివాసులు నారాముల్ల రాములు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం శంభీపూర్ లోని కమిటీ హాల్లో శంభీపూర్ నివాసులు క్యాసారం శ్రీకాంత్ కుమారుల పుట్టు పంచల కార్యక్రమములో పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## చేనేతకారులకు మరింత చేయూతనివ్వాలి : లైఫ్ కోచ్ శ్రీలక్ష్మి రెడ్డి

### సత్యసాయిలో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన - 2025, సోషలైట్ మరియు లైఫ్ కోచ్ శ్రీలక్ష్మి రెడ్డి గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు.చేనేత ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని శ్రీలక్ష్మి రెడ్డి అన్నారు. భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని ఆమె అన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 18వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 74 వేల రకాల వస్త్రోత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

## ఆకెళ్లకు కొత్తూరి పురస్కారం...




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : భీమన్న సాహితీ నిధి కళా నిలయం ఆధ్వర్యంలో హైమవతి భీమన్న పుట్టినరోజు వేడుకలు త్యాగరాయ గానసభలో జరిగాయ్.బాలసాహిత్యం రచయిత్రి ఆకెళ్ల వెంకట సుబ్బలక్ష్మి ని ఘనంగా సత్కరించారు.కొత్తూరి వెంకట లక్ష్మి సుబ్బయ్య దీక్షితులు ( హైమవతి భీమన్న తల్లిదండ్రులు) పురస్కారాన్ని ఆకెళ్లకు ప్రధానం చేశారు.సముద్రాల వేణుగోపాలా చారి ఆచార్య టీ. గౌరీ శంకర్ డా. ఆలూరి విజయ లక్ష్మి డా. బి.జయరాములు డా. గురజాడ శోభా పేరిందేవి సుమిత్ర పంపన అతిధులుగా హాజరయ్యారు.ఎ. సురేందర్ పుష్పలత ఈ వేడుకను నిర్వహించారు.నాట్యా గురువు రేణుకా ప్రభాకర్ బాలలు నాట్య ప్రదర్శన చేశారు.

## అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ :అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆకాంక్షించారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీశ్రీ కనకదుర్గ దేవి దేవాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ వేద పండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం శ్రీశ్రీ కనకదుర్గ దేవి దేవస్థానం ఈవో, మాజీ ఎమ్మెల్యేకి చిరు జ్ఞాపకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, టిపిసిసి సభ్యులు సీతారాం ప్రవీణ్, మల్లేశ్ గౌడ్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం
15 ఆగస్టు 2025

# హిమాయత్‌నగర్ రిజర్వాయర్‌లో 11 గేట్లను ఎత్తివేసిన జల మండలి అధికారులు

▶▶ మూసినది తీరంలో పెరిగిన వరదనీటి ప్రవాహం....

▶▶ మూసీనది వరదను తిలకించిన పురానాపూల్ పరిసరవాసులు....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత వారం రోజులు రాష్ట్ర మంతటా కురుస్తున్న భారీ వర్షాలకు జంట నగరంలోని ఉస్మాన్‌సాగర్,హిమాయత్‌సాగర్‌లో భారీగా వరదనీరు చేరడంతో, ఈ రెండు రిజర్వాయలు పూర్తి స్థాయిలో నిండిపోవడంతో, ముందు జాగ్రత్త చర్యగా జలమండలి అధికారులు గురువారం హిమాయత్‌సాగర్ రిజర్వాయర్‌కు సంబంధించి ఏకంగా 11 గేట్లను ఏత్తివేయడంతో, ఒక్కసారిగా మూసినది పరివాహక ప్రాంతం వరదనీటిలో దర్శనం ఇస్తుంది. నది పరివాహక ప్రాంతం అంతా వరదనీటితో ప్రవహించడంతో, ఒక్కసారిగా బాటసారులు, వాహనాదారులు వరదనీటి ప్రవాహన్ని తిలకిస్తున్నారు. ఇప్పటికే పురానాపూల్ బ్రిడ్జి కిందగల పురానాపూల్-జియాగూడ కమేళా బైపాస్ రోడ్డులో వరదనీరు రోడ్లమీద నిలిచిపోవడంతో, కుల్సుంపురా పోలీసులు బైపాస్ రోడ్డును తాత్కలికంగా మూసివేశారు. దీంతో ఈ రోడ్డు మార్గంలో నిత్యం రాకపోకలు కొనసాగించే వాహనాదారులు తమ వాహనాలను జియాగూడ ప్రధాన రోడ్డుగుండా, మరికొందరు కార్వాన్ ప్రధాన రోడ్డుగుండా రాకపోకలు కొనసాగిస్తుండడంతో, ఒక్కసారిగా ఈ రోడ్డులో ట్రాఫిక్ సమస్యలు నెలకున్నాయి. మూసినదిలో వరదనీటి ప్రవాహం పెరిగిపోవడంతో, పురాణాపూల్ బై పాస్ రోడ్డు ప్రక్కనగల పీలి మండప్ శివాలయం,పురానాపూల్‌లోని చారిత్రాత్మకమైన శివాలయం, బై పాస్ రోడ్డులోగల శ్రీసీతారాంమాజనేయ స్వామి ఆలయం,ప్రక్కనగల జలమండలి,విద్యుత్ శాఖకు సంబంధించిన వాటిలోకికూడ కొంతమేరకు వరదనీరు చేరింది.

## నాంపల్లిలోని కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కీళ్ళ సమస్యలతో బాధపడుతున్న రోగులకు అవగాహన సదస్సు కార్యక్రమం

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః నాంపల్లిలోని కేర్ ఆసుపత్రిలో గురువారం కీళ్ళ సమస్యలతో బాధపడుతున్న రోగులకోసం ప్రత్యేకంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ క్రికెట్ కెప్టెన్ మహ్మద్ అజహరుద్దీన్ పాల్గొని జ్యోతిప్రజ్వలన గావించి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంత్రిక జీవనశైలీలో ఆనేక మంది కీళ్ళ సమస్యతో బాధపడేవారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుందని ఆయన ఆందోళనను వ్యక్తంచేశారు. తనకు కీళ్ళ ఏముకలు,విలువ ఏమిటో తాను ప్రత్యక్షంగా చూశానని,ఆర్థోపెడిక్‌లో అధునాతన పద్ధతులు వచ్చాయన్నారు. కీళ్ళ సమస్యలు ఉన్నవారు సకాలంలో ఆర్థోపెడిక్ వైద్యులను సంప్రదిస్తే,వారు మెరుగైన చికిత్సను అందిస్తారన్నారు. ఈ సందర్భంగా డా. శశికాంత్,డా. శివకుమార్,డా. ప్రభాకర్,డా. మధు,డా. ఆశిష్ మాతూర్,డా. సంతోష్,డా. కంనల్ ప్రభాకర్‌ల చేతులమీదుగా కీళ్ళ సమస్యకు సంబంధించిన



గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రోగులు పాల్గొన్నారు.

# ఖాజాగూడ ఓక్రిడ్జ్ పాఠశాలకు జీహెచ్‌ఎంసీ షోకాజ్ నోటీసు

**రోడ్డుపై అక్రమ వాహనాల నిలుపుదలతో 500 మీటర్ల ట్రాఫిక్ జామ్ %-% మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశం**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఖాజాగూడ లో ఉన్న ఓక్రిడ్జ్ అంతర్జాతీయ పాఠశాల నిర్వహణపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) షోకాజ్ నోటీసు జారీ చేసింది. పాఠశాల వాహనాలను ప్రభుత్వ రోడ్డుపై అక్రమంగా నిలిపివేయడం వల్ల సుమారు 500 మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడి, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించినట్లు అధికారులు గుర్తించారు. జీహెచ్ఎంసీ చట్టం 1955 సెక్షన్ 405, టీజీ-బీపాస్ చట్టం 2020 నిబంధనలకు ఇది విరుద్ధమని స్పష్టం చేసిన జీహెచ్ఎంసీ, దీనిని ప్రభుత్వ భూమిపై అనధికార ఆక్రమణగా పరిగణించింది. వెంటనే వాహనాలను తొలగించి, ఇకపై రోడ్డుపై వాహన నిలుపుదల చేయరాదని ఆదేశాలు జారీ చేసింది. మూడు రోజుల్లో వివరణ సమర్పించకపోతే వాహనాలను ఈడ్చి వెళ్లి స్వాధీనం చేసుకోవడం, జరిమానాలు విధించడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోసం ఈ చర్యలు చేపట్టినట్లు సర్కిల్-20 ఉప కమిషనర్ తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో బోనాల పండుగ

ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 14) పట్టణంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పెద్దమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు, బోనాలతో నృత్య ప్రదర్శన చేస్తూ, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లారు. అంతకుముందు స్థానిక శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పట్టణంలోని పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట యాదవ సంఘం , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు, టై బెల్టుల అందజేత

కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 14): కేశంపేట మండలం కొండా రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులకు గురు వారం బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ అంద జేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్‌గౌడ్ మాట్లా డుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రేమ్‌కుమార్‌గౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, చక్రధర్, మల్లికార్జున్, నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, దర్శన్, ధశరథ్, అశోక్, ఉదయ్‌కుమార్‌గౌడ్, మహ్మద్, లింగంయాదవ్, నరేష్, సంతోష్, నర్సింహ్మా, శ్రీశైలం, మాధవ్, అరవింద్, ఆశిఫ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 14) ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించిన మాజీ కార్పొరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్ దంపతులు. గురువారంబండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ డివిజన్ లోని శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం 4వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని. అమ్మవారిని దర్శించుకున్నారు. అందరిపై అమ్మ అనుగ్రహం ఉండాలని ప్రత్యేక పూజలు చేయించామని మాజీ కార్పొరేటర్ దంపతులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్ , రాజు , సబ్కా మాలిక్ ,ఆలయ కమిటీ సభ్యులు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రానికి యాచకులు...

**19 మంది యాచకులను తరలించిన మియాపూర్ పోలీసులు**





మియాపూర్,మేజర్ న్యూస్ : యాచకుల ప్రమాదాలను నివారించడానికి నివారణ చర్యల్లో భాగంగా మియాపూర్ పోలీస్ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 19 మంది యాచకులను గుర్తించి వారిని రామోజీ ఫిల్మ్ సిటీ సమీపంలోని అబ్దుల్లాపూర్మెట్ వద్ద ఉన్న అలేటి ఆశ్రమానికి తరలించారు.

## శ్రీ సంజనగూడు శ్రీ రాఘవేంద్రస్వామి మఠం కళా వేదికపై నేడు కృష్ణం వందే

**జగద్గురుం నృత్యప్రదర్శన – శ్రీ కృష్ణ రాయబారం పద్య నాటక ప్రదర్శన**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ సంజనగూడు రాఘవేంద్ర స్వామి మఠం సహకారంతో, మంత్రాలయ పీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ 1008 డాక్టర్ సుబుదేంద్రతీర్థ స్వామీజీ దివ్య ఆశీస్సులతో స్వాతంత్ర్య దినోత్సవం, శ్రీ కృష్ణ జన్మాష్టమి ని పురస్కరించుకొని స్వర్గీయ దేవు ధనంజయ చారి స్మృత్యర్థం తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సహాయ సహకారములతో ఆగష్టు 15 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు సంజనగూడు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం కళావేదికపై (వనస్థలిపురం) కృష్ణం వందే జగద్గురుం నృత్య ప్రదర్శన అనంతరం శ్రీ కృష్ణ రాయబారం పద్య నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ సమన్వయ ప్రధాన కార్యదర్శి వి. సూర్యప్రకాష్, సంచాలకులు సిహెచ్‌విఆర్‌కె మూర్తి, ఉపాధ్యక్షులు చిట్టిబాల నాగేశ్వర్‌రావులు తెలిపారు. దేవు శోభన్‌బాబు, దేవు నరేష్‌బాబు, దేవు మహే ష్‌బాబు సమర్పణలో జరిగే ఈ కార్యక్రమంలో కవులు, కళాకారులు, కాలనీల వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## అమర రాజా ఎనర్జీ, మొబిలిటీ ఆదాయంలో 13% వృద్ధి

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎనర్జీ & మొబిలిటీ రంగంలో సమగ్ర పరిష్కారాలు అందించే అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికం లో పన్ను ముందు లాభం ?261 కోట్లుగా నమోదు చేసింది. ఇది గత త్రైమాసికంతో పోలిస్తే 16% వృద్ధి. న్యూ ఎనర్జీ బిజినెస్‌లో స్టేషనరీ సెగ్మెంట్ వాల్యూమ్స్ వృద్ధికి దోహదపడ్డాయి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %-% ఆటోమోటివ్ %ఽ% ఇండస్ట్రియల్ హర్షవర్ధన గౌరినేని మాట్లాడుతూ బలమైన డిమాండ్, ఆఫ్టర్‌మార్కెట్‌లో వృద్ధి కారణంగా దేశీయ ఆదాయంలో 10%కు పైగా వృద్ధి సాధించాం. ట్యూబ్యులర్ బ్యాటరీ వ్యాపారం సీజనల్ పనితీరు చూపగా, ఇండస్ట్రియల్ సెగ్మెంట్‌లో/డేటా సెంటర్ బిజినెస్ 13% వృద్ధి సాధించింది" అని అన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ %-% న్యూ ఎనర్జీ బిజినెస్ విక్రమాదిత్య గౌరినేని పేర్కొంటూ టెలికాం రంగం వేగంగా లిథియంకు మారుతోంది. స్టేషనరీ సెగ్మెంట్‌లో వాల్యూమ్ వృద్ధి బలంగా కొనసాగుతోంది. తెలంగాణలో గిగా ఫ్యాక్టరీ నిర్మాణం ప్రణాళిక ప్రకారం కొనసాగుతోంది" అన్నారు. చైర్మన్ %ఽ% మేనేజింగ్ డైరెక్టర్ జయదేవ్ గల్లా వ్యాఖ్యానిస్తూ భౌగోళిక ఉద్రిక్తతలు, గ్లోబల్ అనిశ్చితి మధ్య, త్రైమాసికం వారీగా ఆదాయ, లాభాల్లో గణనీయమైన వృద్ధి సాధించాం. లీడ్ యాసిడ్ వ్యాపారం, న్యూ ఎనర్జీ వ్యాపారం రెండూ బలంగా ముందుకు సాగుతున్నాయి" అని తెలిపారు.

## దర్జాగా వచ్చిన దొంగ పార్కు చేసిన బైక్ ను 3 నిమిషాల్లోనే చోరీ

బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 14):దర్జాగా వచ్చిన దొంగ పార్కు చేసిన జర్నలిస్టు బైక్ ను 3 నిమిషాల్లోనే గుర్తు తెలియని దొంగ చోరీ చేసి అంతే దర్జాగా అదే బైక్ పై దర్జాగా వెళ్లిన సంఘటన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సిఐ శంకర్ కుమార్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలగూడలో నివాసం ఉండే ముత్తయ్య ముదిరాజ్ మహేశ్వరం మండలం రిపోర్టర్ గా పని చేస్తున్నాడు. అతడు ప్రతిరోజు లాగానే బుధవారం ఉదయం 8.20 కి ఖీఖ07 ఉం 7056 హీరో ప్లస్ ద్విచక్ర వాహనం పైన అతని పెద్ద బాబును బాలాపూర్ చౌరస్తాలో ఉన్న వాగ్దేవి జూనియర్ కాలేజీలో జర్నలిస్టు డ్రాప్ చేసినట్లు తెలిపారు.

# ఘనంగా 'వజ్రా టీవీఎస్ షోరూమ్' ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పేట్‌బషీర్ బాగ్, కొంపల్లి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "వజ్రా టీవీఎస్ షోరూమ్"ను గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వజ్రా టీవీఎస్ షోరూమ్ దినదినం వృద్ధిలోకి రావాలని కోరుతూ ప్రొప్రైటర్ దినేష్ కుమార్, వెంకటస్వామిలకు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి హృదయ పూర్వక శు భాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ ప్రొగ్రామ్ నటి వర్ష, మల్కాజిగిరికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు మండల రాధా కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, జెఏసీ వెంకన్న, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







# ఉద్యోగాల పేరిట మోసపోయిన తమకు న్యాయం చేయాలి - రాష్ట్ర ప్రభుత్వానికి బాధితుల విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఆధారిత ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి తమ నుంచి కోటి 40 లక్షలు కాజేసిన వారిపై సిట్ తో సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ పస్ క్లబ్లో వారు మీడియాతో మాట్లాడారు. ఆరు నెలలకే పర్మినెంట్ చేస్తారని తప్పుడు ఆర్డర్ కాపీలతో తమను నమ్మించినట్లుగా మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన బాధితులు కె.నాగరాజు, ఎన్ .విజయ రాష్ట తెలిపారు. కరీంనగర్ కు చెందిన బిజ్జిగిరి శ్రీనివాస్, అతని స్నేహితుడు అబ్బోజు శ్రీనివాస్, అతని చెల్లలు బొజ్జిగిరి శ్యామల ఆరోగ్యశాఖలో(సీనియర్ అసిస్టెంట్)పనిచేస్తుందని కాంట్రాక్ట్ ఆధారిత ఉద్యోగాలిస్తామని తమను నమ్మించారని తెలిపారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని రాంగోపాల్‌పేటలోని సింధికాలనీలో అభ్యదయ పబ్లికేషన్స్2019 సెప్టెంబర్ నుంచి 2020 జనవరి వరకు 16 మందికి ఉద్యోగ శిక్షణ ఇచ్చారని తెలిపారు. శిక్షణాకాలంలో నెలకు ఒక్కొక్కరికి రూ.6వేల చొప్పున స్టైఫండ్‌ను బాధితుల అకౌంట్‌లో జమ చేశారని వివరించారు. అప్పటికే తాము రూ.40లక్షల చొప్పున బీజ్జిగిరి శ్రీనివాస్, భార్య బుజ్జిగిరి కొమలకు ఇచ్చామని తెలిపారు. ఇది నమ్మిన మా కుటుంబసభ్యులలో కొందరు రూ. 30లక్షలకుపైగానే నగదును బిజ్జిగిరి శ్రీనివాస్ చెల్లలు బిజ్జిగిరి శ్యామలకు ఇచ్చారని పేర్కొన్నారు. మొత్తం 23 మంది బాధితుల దగ్గర నుంచి రూ.కోటి 40లక్షలు విలువైన నగదులో కొంత బ్యాంక్ అకౌంట్‌ల ద్వారా, మరికొంత నగదును శ్యామలకు అప్పగించారని తెలిపారు. ఉద్యోగ శిక్షణతోపాటు తనను ప్రత్యేకంగా సచివాలయం తీసుకెళ్లి ఓ ఆఫీసర్ దగ్గర ఇంటర్వ్యూ కూడా చేయించారని నాగరాజు తెలిపారు. అప్పటిదాకా తమకు ఉద్యోగాలస్తాయానే ఆశతోనే ఉన్నామన్నారు. కానీ, చివరికి ఉద్యోగ ఆర్డర్ కాపీ నకిలీదని తేలిందన్నారు. తాము మోసపోయామని గ్రహించి 2024 జూ లై 5న రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. కానీ, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.తమను మోసం చేసిన వారిపై వివిధ పోలీస్‌స్టేషన్లలో కేసులు కూడా ఉన్నాయని తెలిసిందన్నారు. తమ ఫిర్యాదుపై పోలీసులను గట్టిగా అడిగితే తమమీదనే కేసు నమోదు చేస్తామని బెదిరించారని వాపోయారు.చివరకు ఎఫ్ఐఆర్ బుక్ చేశారని, కానీ వారిలో ఒక్కరినీ కూడా పోలీస్ స్టేషన్ కి తీసుకరాలేదన్నారు.తాము స్టేషన్ లో వుండగానే మా ముందటనే వారితో పోలీసులు ఫోన్‌లో మాట్లాడారు కానీ, మాకు దొరకడం లేదని తమతో చెప్తున్నారని తెలిపారు. ఇలా ఐదు నెలలు సాగదీస్తూ, చివరకు వారు కండిషన్ బెయిల్ తీసుకొచ్చుకున్నారనీ అన్నారు. ఏమైనా వుంటే కోర్టు లోనే మాట్లాడుకొమ్మని పోలీసులు చెప్పుతున్నారని, ఎ2 ఉన్నటువంటి అబ్బొజు శ్రీనివాసుని ఇంతవరకు పట్టుకో లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని, తమను మోసం చేసిన వారిపై సిట్ ద్వారా సమగ్ర దర్యాప్తు చేయించి, సొత్తును రికవరీ చేసి, తమకు న్యాయం చేయాలని వారు వేడుకొన్నారు.

# బాలికలకు శానిటరీ ప్యాడ్స్ వితరణ ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అగర్వాల్ సమాజ్ అశోక్ నగర్ శాఖ ఆధ్వర్యంలో హైదర్గూడా లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో శానిటరీ పాడ్స్ వితరణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ హాజరై బాలికలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలికలు పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని అన్నారు. ఋతుచక్ర సమయంలో శుభ్రమైన ప్యాడ్స్ వాడుకుంటే, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశమునట్లు చెప్పారు. అనంతరం చక్కని కార్యక్రమాన్ని నిర్వహించిన అగర్వాల్ సమాజ్ నేతలను కార్పొరేటర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుద్ గుప్తా , అశోక్ నగర్ శాఖ అధ్యక్షుడు సంజీవ్ కుమార్ అగర్వాల్, సెక్రటరీ సత్యనారాయణ గుప్తా, ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ అగర్వాల్ సమాజ్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నాట్య శోభ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శాస్త్ర సంగీత సాహిత్య సమ్మే ళ్ళనం చందానగర్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో 11 వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు.చావాలి బాల త్రిపుర సుందరి ఎన్ జ్ఞానమయి శ్రీనివాస్ యాదవ్ డా. కోమల్ కపూర్ సైంటిస్ట్ జొన్నలగడ్డ సూర్య ఈశ్వర్ ప్రసాద్ పాల్గొన్నారు.నాట్యా శోభతో గానసభ మురిసింది.

## యువజన దినోత్సవం ముగింపు వేడుకల్లో పురస్కారాల ప్రధానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల ఆగస్టు 19న ఉదయం 10 గంటలకు అబిడ్స్, బొగ్గులకుంట లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గ్లోబల్ ఐకాన్ యూత్ అవార్డు 20 25 మరియు జాతీయ ఐక్యత అవార్డు 20 25 ను వివిధ రంగాలలో సమాజ సేవలో సేవలందిస్తున్న వారికి ఎంపిక చేశామన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ మరియు మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండ ప్రకాష్, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, శాసనమండలి సభ్యులు బుగ్గారపు దయానంద్ గుప్తా, జాతీయ బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దంద్రు కుమారస్వామి, ప్రముఖ విద్యావేత్త మరియు పర్యావరణం వేత్త వైద్య రత్న లైన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి సభాధ్యక్షులుగా నిర్వహిస్తారని, డిస్టిక్ చైర్ పర్సన్ జంతు సంరక్షణ లైన్స్ ఇంటర్నేషనల్ 320 డి లయన్ ప్రేమ్ చంద్ మునోట్ జైన్ గౌరవ అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా సందర్భంగా డిప్యూటీ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ నిజాంబాద్ శ్రీ కెపి శరత్, ప్రముఖ సంఘ సేవకురాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పల్లెబోయిన సబిత ముదిరాజ్, తెలంగాణ నర్సింగ్ కౌన్సిల్ రిజిస్టర్ ప్రొఫెసర్ బండ విద్యావతి, ఆరెకటిక సంఘం జాయింట్ సెక్రెటరీ మంజరి గన్షామ్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ శంబేలు శాంతాబాయి, తూర్పుగోదావరి జిల్లా ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీ. రాజరాజేశ్వరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఇ .శంకర్, మల్కాజ్గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సిఎన్ జగన్, సంఘ సేవకులు ఈదా భాస్కర్, సిద్ధి రెడ్డి కందకుంట్ల,అంబర్పేట్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల హెడ్ కానిస్టేబుల్ శ్రీపి రామకృష్ణ ముదిరాజ్, విద్యావేత్త ఫిలోమన్ సర్వెస్టర్, రిదీష్ జాగిదారులకు జాతీయ ఐక్యత అవార్డు 2025 ప్రదానం చేస్తున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా గ్లోబల్ యూత్ అవార్డు 20 25 ను అంగర్ సింగ్ మంత్రి, డాక్టర్ యోగి రాజ్ వైద్య, జే శివశాస్త్రి, మహమ్మద్ ఇనాయత్, కుమారి పి.శోభిత రెడ్డి,పోటెల్ స్వభోద యాదవ్,. మందడి మహేష్ కుమార్ యాదవ్, టి. విద్యాసాగర్ లకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

## చిక్కడపల్లి ఆంధ్రా విద్యాలయం విద్యార్థుల ప్రతిభ...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా. కేవీ రమణా చారి తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రభుత్వ సలహాదారులు చేతుల మీదుగా మసాబ్ ట్యాంక్ లోని వారి క్యాంప్ కార్యాలయంలో ఆంధ్ర విద్యాలయం చిక్కడపల్లి ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి తెలుగు మీడియం లో చదివి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన జాస్మిన్,రుత్విక్ లకు నగదు పారితోషకం,నోటుబుక్స్ అందచేయడం జరిగింది.

ముఖ్య అతిధిగా విచ్చేసిన రమణచారి మాట్లాడుతూ చదువు వల్ల మనిషి ఎంత ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు తెలియచేస్తూ తాను జీవితంలో ఎంత కష్ట పడి చదువుకుని ఈ స్థాయికి చేరుకున్నారో ,అదే విధముగా విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకుని అది చేరుకోవడానికి కష్టపడాలని సూచించారు.యువకళావాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ సభాధ్యక్షత వహించగా, బుర్రా మోహనకృష్ణ స్వాగతం పలుకగా ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి, రచయిత శ్రీధర్,మూర్తి,సుధీర్ కుమార్ పాల్గొన్నారు.

# డిజిటల్ యుగంలో లైబ్రరీల నత్త నడక..!!?

ముషీరాబాద్ మేజర్ న్యూస్:లైబ్రరీ వ్యవస్థలో మార్పు రాలేదు.తెలంగాణ వచ్చాక ఐనా మార్పు వస్తుందనే ఆశ తీరలేదు! మనకు ప్రత్యేక గ్రంధాలయ విధానమే లేదు.కొత్త రాష్ట్రం లో కొత్త విధాన నిర్ణయాల పై ఎలాంటి చర్చ..ప్రణాళికలు రాలేదు.హైటెక్ సిటీ..మనది అంటున్నాం...డిజిటల్ యుగం లో అన్ని ప్రభుత్వ వ్యవస్థాల్లో పెను మార్పులు వస్తున్నాయి..మరమ్మతులు మౌలిక వసతుల కల్పనలో అభివృద్ధి కన్పిస్తుంది.గ్రంధాలయాలి..నిరుద్యోగుల రీడింగ్ హాల్స్ గా మారాయ్...కానీ లైబ్రరీలు సొంతగా తమ వ్యవస్థ ఆశయాలను ఏమేరకు తీరుసున్నాయి. గ్రంధాలయ్యాల్లో కంప్యూటర్ వాడకం ..పెరగలేదు..ఉద్యోగులకు ట్రైనింగ్ లేదు..టే క్నా లాజీ వాడకం లేదు..ఉద్యోగుల భర్తీ లేదు..నైపుణ్యాల పెంపుదల లేదు..గ్రంధాలయాల్లో సాహితీ కార్యక్రమాలు..కల్చరల్ ప్రోగ్రాములు లేవు..స్కూల్ కాలేజీ స్టూడెంట్స్ ను లైబ్రరీలకు ఎలా ఆకర్షించాలో చైతన్యం లేదు...సామాజిక మార్పులకు కేంద్రాలుగా కీలక భూమిక పోషించిన లైబ్రరి వ్యవస్థ కుంటుపడురుంది.. అవకాశావాద నేతలకు నిరుద్యోగులు పావులు గా మారి..లైబ్రరీలు నిరుద్యోగుల నిరసనల అ డ్డా లుగా మారాయి. .ఉద్యోగుల డిమాండ్లు తీరవు..ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు స్వీపర్స్..ఆకలి ఆవేదన తీరదు! గ్రంధాలయాలను కాస్తో కూస్తో పట్టించుకునేందుకు మనకు విద్యా మంత్రి లేకపోవడం మరో దారుణం! ప్రభుత్వ అధికారులు సంప్రదాయ వైఖరులకు భిన్నంగా కొత్త ఆలోచనలు చేయాక పోవడం విశాదం!! ప్రయివేట్ రంగంలో..స్వచ్ఛంద సంస్థలకు ఉన్న ఆకాంక్ష మ న ప్రభుత్వాలకు లేకపోవడం భాధాకరం..స్వాతంత్ర ఉద్యమం ..సాయుధ రైతాంగా పోరుకు. .వేదికలైన గ్రంధాలయ ఉద్యమాలు..వ్యవస్థ ఎటు పోతున్నదో ఆలోచించండి!! సగటు నగర రీడర్స్ ఆవేదన ఇది!!

# కళాకారులకు ఆహ్వానం

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 14 : ప్రజాపతి కల్చరల్ ఈవెంట్ ఆధ్వర్యంలో దశావతారం నృత్య నివేదన కార్యక్రమాన్ని ఓల్డ్ కాజాగూడలోని కూర్మ అవతారం పద్మనాభ స్వామి ఆలయం లో నిర్వహిస్తున్నట్లు ప్రజాపతి కల్చరల్ ఈవెంట్ చైర్మన్ ఫణింద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాలలో అనేక కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. వర్ధమాన కళాకారులను ప్రోత్సహించడమే తమ సంస్థ లక్ష్యమన్నారు. కూచిపూడి, భరతనాట్యం, కథక్, ఒడిసి, పేరిణి నాట్యాంశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల కళాకారులు ఈనెల 20వ తేదీ వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

కళాకారులకు సర్టిఫికెట్స్, మెడల్స్ తో సత్కరించనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు సెల్: 79014 00222ను సంప్రదించాలని కోరారు

నృత్య నివేదన కార్యక్రమంలో కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జర్నలిస్టులకు రాఖీ..!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : చిక్కడపల్లి బ్రహ్మకుమారీస్ శాఖ ఇన్ ఛార్జ్ జయశ్రీ,రస్మిత, విజయ ప్రియలు ఈ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో చిక్కడపల్లి జర్నలిస్టులకు రాఖీలను కట్టి సందేశ మిచ్చారు. న్యాయం,సత్యం,స్వచ్ఛత,ఐక్యత, దయ, శాంతి,ధైర్యంతో పాటు నిజాయితి,ఓర్పు,సహకారం,క్షమ విశాలత,త్యాగం,ఆత్మవిశ్వాసం..ఇలాంటి మంచి గుణాలు మనసులో ఉండాలని కోరారు.అన్యాయం,తప్పు పోకడ,అహం,ద్వేషం,తప్పులెంచడం ...ఇలాంటి అవలక్షణాలను మనసు నుండి దూరంగా ఉంచాలని , ప్రతి ఒక్కరూ శాంతిని పొందాలని, ధ్యానం చేయాలని బ్రమ్మకుమారీస్ కోరారు.

## ప్లాస్టర్ అఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి హాని : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్లాస్టర్ అఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణానికి హాని చేస్తాయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం పీ అండ్ టీ కాలనీలో గణేష్ యువభక్త మండలి ఆధ్వర్యంలో 40 ఫీట్ల మట్టి గణపతి నిర్మాణ పనుల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,నియోజకవర్గ పరిధిలోని సుమారు 90,000 ఇండ్లలో గణపతిని పూజించేవారంతా మన పురాతన,శాస్త్రోతమైన సంప్రదాయ మట్టి వినాయకులను పూజించాలని,రసాయన రంగులతో కూడిన ప్లాస్టర్ అఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలు హాని చేస్తాయని,

పర్యావరణ హితం కోరే ప్రతి ఒక్కరు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మనలో ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, విక్కీ, ప్రదీప్, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సభ్యులు నారాయణ రావు, రాంకుమార్ రాజు,నాగేశ్వరరావు,శ్రీనివాస్ రావు,జ్ఞానేంద్ర రావు,స్వామియాదవ్,రాజేష్ యాదవ్,నవీన్,శేఖర్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో పర్యటించిన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ అలీ

మియాపూర్,మేజర్ న్యూస్ : భారీ వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయాలు ఏర్పడిన ప్రాంతాల్లో గురువారం టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ అలీ ఫరూఖీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,సీఈ కామేష్,ఎస్ సి రవికుమార్,డీఈ జనప్రియ ,ఏడీ హరికృష్ణ లతో కలిసి మియాపూర్ లో పర్యటించారు. అధికారులు, సిబ్బందితో విద్యుత్ సరఫరాను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ డివిజన్ లోని పలు కాలనీలలో విద్యుత్ సరఫరా, కొత్త లైన్ ల ఏర్పాటు, కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్స్ ల సంఖ్యను పెంచాలని సీఎండీ ముషరఫ్ అలీని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అప్ వి గ్రో - అంకురా అభివృద్ధి

### ఆరోగ్యకరమైన పెరుగుదలకు ప్రత్యేక గ్రోత్ క్లినిక్ ప్రారంభం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ తన ప్రత్యేకమైన గ్రోత్ క్లినిక్-అప్ వి గ్రోను ప్రారంభించినట్లు ప్రకటించడానికి సంతోషంగా ఉంది, ఇది పిల్లలు యుక్తవయసులో పెరుగుదల అభివృద్ధి సమస్యలను గుర్తించడం నిర్వహించడం లక్ష్యంగా ఉన్న సమగ్ర కేంద్రం. తమ పిల్లల పొట్టి ఎత్తు లేదా ఆలస్యంగా పెరుగుదల గురించి సమాధానాలు కోరుకునే తల్లిదండ్రుల సంఖ్య పెరుగుతుండడంతో,ఈ క్లినిక్ విస్తృత శ్రేణి పెరుగుదల సంబంధిత పరిస్థితులకు ముందస్తు గుర్తింపు,ఖచ్చితమైన రోగ నిర్ధారణ వ్యక్తిగతీకరిం చిన సంరక్షణను అందించడానికి రూపొందించ బడింది."ఎదుగుదల కేవలం ఎత్తు బరువు కంటే ఎక్కువ,ఇది మీ పిల్లల మొత్తం ఆరోగ్యం,హార్మోన్లు, పోషకాహారం భావోద్వేగ శ్రేయస్సును ప్రతిబింబి స్తుంది. పెరుగుదల కోసం ప్రత్యేకంగా ఉన్న ఈ సమగ్ర సంరక్షణ క్లినిక్ తల్లిదండ్రుల పెరుగుతున్న ఆందోళనలకు ముందస్తు రోగ నిర్ధారణ, వ్యక్తిగతీ కరించిన సంరక్షణ ప్రతి బిడ్డ వారి పూర్తి సామర్థ్యం తో ఎదగడానికి సహాయపడే సరైన మార్గదర్శక త్వాన్ని అందించడం ద్వారా సమాధానంగా ఉంటుంది, "అని అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు ఉన్నం అన్నారు. అప్ వి గ్రో అనేది 0-18 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో వివిధ పెరుగుదల సమస్యలను పరిష్కరించడానికి పీడియాట్రిక్ ఎండోక్రినాలజిస్టులు, జనరల్ పీడియాట్రిషియన్లు, డైటీషియన్లు, క్లినికల్ సైకాలజిస్టులు మరియు ఫిజియోథెరపిస్టులతో కూడిన బహుళ విభాగ బృందాన్ని ఒకచోట చేర్చింది. ఎత్తు, బరువు మరియు యుక్తవయస్సు నుండి టీనేజ్‌లో హార్మోన్ల అసమతుల్యత శరీర ఇమేజ్ సమస్యల వరకు, అప్ వి గ్రో క్లినిక్ సమగ్రమైన, బహుమితీయ అవగాహన తర్వాత ప్రతి బిడ్డకు అనుగుణంగా ఆధారాల ఆధారిత వ్యక్తిగతీకరించిన చికిత్సా ప్రణాళికలను అందిస్తుంది. ఇది ప్రతి బిడ్డ పెరుగుదల మనం పెరిగేకొద్దీ, సానుభూతి, నైపుణ్యం నిర్మాణాత్మక సంరక్షణ ప్రణాళికతో సరైన సమయంలో జోక్యం చేసుకోవాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామని అంకురా మహిళలు పిల్లల కోసం హాస్పిటల్‌లోని కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ మౌనికా రెడ్డి ఎం చెప్పారు. గ్రోత్ హార్మోన్ లోపం, హైపోథైరాయిడిజం, కుటుంబ పొట్టి పొట్టితనం రాజ్యాంగ పెరుగుదల ఆలస్యం వంటి పెరుగుదల సమస్యలను కూడా అంకురా గ్రోత్ క్లినిక్‌లో పరిష్కరిస్తారు. అంకురా ఎల్లప్పుడూ పిల్లల ఆరోగ్యం శ్రేయస్సును పెంపొందించడానికి చురుకైన చర్యలు తీసుకుంటుంది. అప్ వి గ్రో గ్రోత్ క్లినిక్ ప్రారంభించడం అనేది ప్రతి బిడ్డ అభివృద్ధికి ప్రత్యేకమైన,సమగ్రమైన సంరక్షణను అందించడం లో అంకురా నిబద్ధతలో మరో మైలురాయి.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి భద్రతలతో నిర్వహించాలి : పంజాగుట్ట ఎస్‌హెచ్‌ఓ బి.శోభన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి భద్రతలతో నిర్వహించాలని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) బి. శోభన్ మండప నిర్వాహకులకు సూచించారు. గురువారం పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని గణేష్ మండప నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఉత్సవాల నిర్వహణలో పాటించాల్సిన నియమావళి, భద్రతా చర్యలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ బి. శోభన్ మాట్లాడుతూ మండపం ఏర్పాటు, సౌండ్ సిస్టమ్ వినియోగం, ట్రాఫిక్ సౌకర్యాలు, నిమజ్జన మార్గంలో క్రమశిక్షణ, అలాగే ఏవైనా సమస్యలు తలెత్తినపుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించడం వంటి అంశాలను నిర్వా హకులకు వివరించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశం లో ఎస్సై లు నరేష్ , వేంకట కిషన్ లు పాల్గొన్నారు.

## ఘనంగా గౌతమ్ మోడల్ స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





హైదరాబాద్, మేజర్ న్యూస్: గౌతమ్ మోడల్ స్కూల్ ,తిరుమలగిరి బ్రాంచ్ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా, దేశభక్తి ఉత్సాహంతో జరుపుకున్నారు. దేశం కోసం దేవుని ఆశీస్సులను కోరుతూ ప్రార్ధన గీతంతో వేడుక ప్రారంభమైంది. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, విద్యార్థులు హాజర య్యారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టు కున్నారు. మహనీయుల వేషధారణలో అలరించారు. ఈరోజు మన దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. బ్రిటిష్ వలస పాలన నుండి మన దేశం విముక్తి పొంది 78 ఏళ్లు నేటితో పూర్తవుతోంది. ఈ సందర్భంగా మన స్వేచ్ఛ మన హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనం ఓసారి స్మరించుకోవాలి. వారి త్యాగాలను తలుచుకున్నప్పుడల్లా మన హృదయాలు గర్వంతో, కృతజ్ఞతతో నిండిపోవాలి. మన పూర్వీకులు శతాబ్దాల పాటు పోరాడి ఎంతోమంది ప్రాణాలను అర్పించి ఈ స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చారు. 1947 ఆగస్టు 15న మన భారతదేశంలో స్వతంత్ర దేశంగా మారింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న ప్రతిసారీ గొప్ప ప్రజాస్వామ్య దేశంలో మనం పుట్టినందుకు గర్వంగా తలెత్తుకోవాలి. మనందరం కులం, మతం, భాష, ప్రాంతాలవారీగా కాకుండా భారత పౌరులుగా గుర్తింపును పొందాలి అని ప్రిన్సిపాల్ కల్పనా చెప్పారు

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఏకం చేసి జరుపుకుందాం యెడ్ల మధుకర్ (మధు) ముఖ్య అతిథి దేవ్నార్ అంధుల పాఠశాల నుండి ప్రత్యేక విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సికింద్రాబాద్‌లోని పాట్ మార్కెట్‌లో యెడ్ల మధుకర్ మరియు తకరబస్తీ ప్రజలు నిర్వహిస్తున్నారు.
హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో



సూర్య
www.suryaa.com
హెల్పర్స్ కావలెను
ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషిన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను
ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072